# సూర్య
www.suryaa.com

18 వ వసంతంలోకి ...

శుక్రవారం 24 జనవరి 2025 , పేజీలు 07

# అదిలాబాద్ - మంచిర్యాల

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

★ నిర్మల్ ★ కొమురంభీం ఆసిఫాబాద్




# అర్హత గల ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల అమలు

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :** ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పథకాల ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు.గురువారం జిల్లాలోని మంచిర్యాల మున్సిపల్ పరిధిలోని 17, 18 వార్డులలో నిర్వహించిన వార్డు సభలలో మున్సిపల్ కమీషనర్ మారుతి ప్రసాద్‌తో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇల్లు లేని నిరుపేద లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పథకం క్రింద ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. సొంత స్థలం కలిగి ఉండి ఇల్లు లేని అర్హత గల నిరుపేదలను గుర్తించి ఇందిరమ్మ ఇండ్ల పథకం వర్తింపచేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజాపాలనలో ఇందిరమ్మ ఇండ్ల కొరకు దరఖాస్తు చేసుకున్న వారి వివరాల పరిశీలన అనంతరం అర్హుల జాబితాలో ప్రభుత్వ నిబంధనల మేరకు ప్రాధాన్యత క్రమంలో అత్యంత నిరుపేద అర్హులకు పథకం ఫలాలుఅందించడం జరుగుతుందని తెలిపారు. జాబితాలో వివరాలు రాని వారు దరఖాస్తు చేసుకోవచ్చుని,రేషన్‌కార్డులజారీలో నిబంధనలు పాటిస్తూ అర్హులైన అభ్యర్థుల వివరాలు క్షేత్రస్థాయిలో పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. (మిగితా2లో)

గణతంత్ర దినోత్సవ వేడుకలకు

# పూర్తిస్థాయిలో ఏర్పాట్లు

## - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

2 లో



ప్రజలందరూ రోడ్డు భద్రతా నియమాలపై

# అవగాహన కలిగివుండాలి

## - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

2 లో



76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని

# రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నాలుగు పథకాల అమలు

## - జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాదు/ఇచ్చోడ,సూర్య మేజర్ న్యూస్** జనవరి 26 వ తేదీన భారత 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నాలుగు పథకాల ను అమలు చేయడం జరుగుతుందని జిల్లా పాలనాధికారి రాజర్షి షా అన్నారు.జిల్లా పాలనాధికారి గురువారం ఇచ్చోడ మండలం కోకస్ మాన్నూర్, బజార్ హత్నూరు మండలం జాతర్లలో ప్రజాపాలన గ్రామసభలలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 75వ భారత గణతంత్ర దినోత్సవాన్ని పూర్తి చేసుకొని 76 వ భారత గణతంత్ర దినోత్సవంలోకి అడుగు పెడుతున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు ఈ నాలుగు పథకాల అమలుకు 26వ తేదిన ఘనంగా శ్రీకారం చుట్టనున్నారని అన్నారు.గ్రామస్తులు ఎవరు కూడా ఆందోళన చెందవద్దని ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు నిరంతర ప్రక్రియ ని అన్నారు.అర్హులైన లబ్ధిదారులు అందరికీ ఈ పథకాలు అందజేయడం జరుగుతుందని, (మిగితా2లో)

ప్రతి విద్యార్థి ఉన్నత ఆశయంతో చదివి

# సమాజంలో గుర్తింపు పొందాలి

## - పదవ తరగతి పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించాలి
## - కేజీబీవీ పాఠశాల విద్యార్థులకు పాఠాలు బోధించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్,సూర్య మేజర్ న్యూస్ :** ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని ప్రతి విద్యార్థి ఉన్నత ఆశయంతో చదివి సమాజంలో మంచి గుర్తింపు పొందాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు.గురువారం స్థానిక సోఫి నగర్ సమీపంలోని నిర్మల్ గ్రామీణం, సోన్ కేజీబీవీ పాఠశాలలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టోర్ రూమ్, కిచెన్, డైనింగ్ హాల్ తదితర వాటిని పరిశీలించారు. స్టోర్ రూమ్‌లో నిల్వ ఉంచిన సన్నబియ్యం, ఇతర సరుకుల నాణ్యతను, విద్యార్థుల కోసం వండిన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి నిర్వాహకులకు కీలక సూచనలు చేశారు. మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా అని నిశిత పరిశీలన జరిపారు. ఆహార పదార్థాలను భద్రపరిచే విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, పరిశుభ్రమైన వాతావరణంలో భోజనం తయారు చేసేలా చూడాలన్నారు. కూరగాయలు, ఆహారం కలుషితం కాకుండా అన్ని జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ప్రతిరోజూ భోజనం వండడానికి ముందే ఆహార పదార్థాల నాణ్యతను క్షుణ్ణంగా పరిశీలించాలని, కాలం చెల్లిన సరుకులు, నాసిరకం కూరగాయలను వినియోగించకూడదని, కోడిగుడ్ల నాణ్యతను కూడా ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఆదేశించారు. నాసిరకమైన బియ్యం, వంట నూనె, ఇతర సరుకులు సరఫరా చేస్తే వెంటనే అధికారుల దృష్టికి తేవాలని అన్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని సూచించారు.అనంతరం తరగతి గదిలో జిల్లా కలెక్టర్ విద్యార్థులతో నేరుగా మమేకమై వారికి అభ్యాసం,లక్ష్యాలు,సబ్జెక్ట్‌ల వారీగా పాఠాలు బోధించి సూచనలు చేసారు.విద్యార్థులు తమ పాఠాలను సమర్థవంతంగా చదవడం,సమయ పాలన పాటించడం ముఖ్యమని సూచించారు. భవిష్యత్తు లక్ష్యాలు స్పష్టంగా నిర్ణయించుకొని వాటిని సాధించేందుకు కృషి చేయాలని అన్నారు. పరీక్షల సమయంలో ఆందోళన లేకుండా విశ్వాసంతో ఉండాలని ప్రోత్సహించారు. గణితం ప్రశ్నలను అడిగి విద్యార్థులతో బోర్డు పై జవాబులను చేయించారు.సబ్జెక్ట్‌ల వారీగా విద్యార్థుల సందేహాలను నివృత్తి చేయాలనీ ఉపాధ్యాయులకు కలెక్టర్ సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి కలెక్టర్ సహపంక్తి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో కేజీబీవీల కోఆర్డినేటర్ సలోమి కరుణ, ప్రత్యేక అధికారులు సుజాత, లతాదేవి, తహసిల్దార్ రాజు,అధికారులు,ఉపాధ్యాయులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకు లింకేజీ లక్ష్యాలను పూర్తిస్థాయిలో సాధించాలి

## - జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి



**ఆసిఫాబాద్,23 జనవరి సూర్య మేజర్ న్యూస్** జిల్లాలో నిర్దేశించిన బ్యాంకు లింకేజీ లక్ష్యాలను పూర్తి స్థాయిలో సాధించే విధంగా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు.గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారాం, ప్రాజెక్టు మేనేజర్ వెంకట్‌లతో కలిసి ఎ.పి.ఎం.,సి.సి.లతో బ్యాంకు లింకేజీ లక్ష్యాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నిర్దేశించిన బ్యాంకులు ఇంకేది లక్ష్యాలను ఈ నెల 29వ తేదీ వరకు 100 శాతం సాధించే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.స్వయం సహాయక సంఘాలు తీసుకున్న రుణాలను తిరిగి బ్యాంకులకు చెల్లించే విధంగా నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు. నిర్దేశిత లక్ష్యం పూర్తి అయ్యేవరకు జిల్లా ప్రాజెక్టు మేనేజర్లు జిల్లా కేంద్రంలోనే ఉండాలని తెలిపారు. అనంతరం బ్యాంకు లింకేజీలు,రుణాల వసూలు పై మండలాల వారీగా సమీక్షించారు.ఈ కార్యక్రమంలో అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి రామకృష్ణ,జిల్లా ప్రాజెక్టు మేనేజర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హత గల ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల అమలు

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మొదటి పేజీ తరువాయి...**

గతంలో మీ-సేవ కేంద్రాలలో చేసుకున్న దరఖాస్తులు, సామాజిక, ఆర్థిక, విద్య, వైద్య, రాజకీయ, కుల గణన కార్యక్రమంలో సేకరించిన సమాచారం, ప్రజాపాలనలో దరఖాస్తులు చేసుకున్న వారి వివరాలు జాబితాలో రానప్పటికీ మండల ప్రజా పరిషత్ కార్యాలయాలు, ప్రజాపాలన సేవా కేంద్రాలలో, గ్రామసభలలో దరఖాస్తు చేసుకోవచ్చని, అర్హులైన ప్రతి ఒక్క కుటుంబానికి ఆహార భద్రత రేషన్ కార్డు అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, రేషన్ కార్డు దరఖాస్తు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని తెలిపారు.



రైతు భరోసా పథకంలో వ్యవసాయ యోగ్యం కాని రాళ్లు, గుట్టలు, కాలనీలు, ఇండ్ల వెంచర్లు,లే-అవుట్లు, రైల్వే,నాలా భూములు,వివిధ అభివృద్ధి పథకాల కొరకు ప్రభుత్వం సేకరించిన భూములు జాబితా నుండి తొలగించాలని తెలిపారు. వ్యవసాయ యోగ్యం గల భూమికి రైతు భరోసా ఖచ్చితంగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం క్రింద నిరుపేద కూలీలు, వ్యవసాయ కూలీలు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కనీసం 20 రోజులు పని చేసిన కుటుంబాలను గుర్తించి, అర్హత మేరకు అర్హులైన లబ్దిదారులకు పథకం వర్తింపజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 24వ తేదీ వరకు గ్రామపంచాయతీలలో గ్రామసభలు, మున్సిపాలిటీలలో వార్డు సభలు నిర్వహించి అర్హులైన వారి జాబితాను చదివి వినిపించిన అనంతరం జాబితాలో లేని వారి నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, గ్రామ సభ నిర్వహించే ముందు ఆయా ప్రాంతాల ప్రజలకు సమాచారం అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

---

# అర్హత గల ప్రతి ఒక్కరికి పరిహారం

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,సూర్య మేజర్ న్యూస్ :**

మంచిర్యాల-వరంగల్-ఖమ్మం-విజయవాడ జాతీయ రహదారి 163జి నిర్మాణంలో భూములు కోల్పోయిన అర్హులైన ప్రతి ఒక్కరికి పరిహారం అందించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా



కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని రాజస్వ మండల అధికారి కార్యాలయంలో జాతీయ రహదారి విస్తరణలో భూములు కోల్పోయిన బాధితుల వివరాలను మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్రావుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ రహదారి 163జి 384 కిలోమీటర్ల మేర ఉంటుందని, రహదారి నిర్మాణంలో భూములు కోల్పోయిన వారి జాబితా ప్రకారం బాధితులకు నష్టపరిహారం చెల్లించడం జరిగిందని, ఆర్బిట్రేషన్ కొరకు దరఖాస్తు చేసుకున్న వారికి పరిహారం అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మొదటి జాబితాలో పరిహారం అందని అర్హత గల వారు సంబంధిత పత్రాలు, బ్యాంక్ పాస్ పుస్తకాలతో సంప్రదించినట్లయితే రికార్డులు పరిశీలించి సరిగ్గా ఉన్నట్లు నిర్ధారణ జరిగితే సంబంధిత లబ్దిదారుల నుండి అక్విటెన్సీ తీసుకొని నిర్దేశిత ధరల ప్రకారం పరిహారం చెల్లించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

---

### గణతంత్ర దినోత్సవ వేడుకలకు

# పూర్తిస్థాయిలో ఏర్పాట్లు

## - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్**

జిల్లా కేంద్రంలో ఈ నెల 26న నిర్వహించనున్న గణతంత్ర దినోత్సవ వేడుకలకు పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని పోలీస్ హెడ్ క్వార్టర్ లో గల పోలీస్ పరేడ్ మైదానంలో వేడుకల సందర్భంగా కొనసాగుతున్న పనులను జిల్లా ఎస్. పి. డి.వి.శ్రీనివాస్ రావు, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్, అదనపు ఎస్. పి. ప్రభాకర్ రావు, ఆసిఫాబాద్ ఎ.ఎస్.పి. చిత్తరంజన్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లాలో జరగనున్న వేడుకలను అధికారులు సమన్వయంతో పనిచేసి ఘనంగా నిర్వహించాలని తెలిపారు. వేడుకలలో భాగంగా వివిధ ప్రభుత్వ శాఖలు సాధించిన ప్రగతి వివరాలతో స్టాల్స్, వైద్య శిబిరం, ప్రముఖులు, ప్రెస్, వేడుకల కార్యక్రమాన్ని వీక్షించేందుకు వచ్చే ప్రజల కొరకు కుర్చీలు, టెంట్లు, త్రాగునీటి ఏర్పాట్లు చేయాలని తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని విద్యార్థులకు త్రాగునీరు, అల్పాహారం ఏర్పాట్లు చేయాలని తెలిపారు. వేడుకల నిర్వహణలో భాగంగా ఆయా శాఖల అధికారులకు కేటాయించిన విధుల ప్రకారం ఏర్పాట్లు పూర్తి చేసి సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

---

### 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నాలుగు పథకాల అమలు

## - జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**మొదటి పేజీ తరువాయి...**

గ్రామసభలో చదువుతున్న లిస్టులో పేర్లు లేకపోతే అదేరోజు అక్కడే దరఖాస్తులు సమర్పించాలని , ఒకవేళ గ్రామసభలో ఎవరైనా



అందుబాటులో లేక దరఖాస్తు చేసుకోకపోతే ఎంపిడిఓ కార్యాలయంలో ప్రజాపాలన మీ సేవ లో దరఖాస్తులు చేసుకోవచ్చు నని అన్నారు. శుక్రవారం వచ్చిన దరఖాస్తులు ఇందిరమ్మ ఇండ్లు 9704, రేషన్ కార్డులు 21760,ఆత్మీయ భరోసా 7430, రైతు భరోసా 114 ధరఖాస్తులను ప్రజల నుండి స్వీకరించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓలు, ఎంపిఓ., పంచాయితి సెక్రటరీ లు, గ్రామ పటేల్, తదితరులు ఉన్నారు.

---

# ప్రజలందరూ రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కలిగివుండాలి

## - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్**

ప్రజలందరూ రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కలిగివుండాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. గురువారం స్థానిక ప్రాంతీయ రవాణా శాఖ కార్యాలయంలో రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా ఏర్పాటుచేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని, రక్తదాన శిబిరాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. వాహన చోదకులందరికీ కంటి చూపు అత్యంత కీలకమన్నారు. ఇటువంటి కంటి వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి వాహనచోదకులందరికీ కంటి పరీక్షలను నిర్వహించడం ద్వారా దృష్టిలోపాలను గుర్తించి, దానికి అనుగుణంగా చికిత్సలను తీసుకోవడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చు అన్నారు. రెండు రోజులపాటు చేపట్టనున్న కంటి వైద్య శిబిరంలో భాగంగా వీలైనంత ఎక్కువ మంది వాహనచోదకులకు కంటి పరీక్షలనునిర్వహించాలన్నారు. అంతకుముందు కార్యాలయంలో ఏర్పాటు చేసిన రక్తదాన





శిబిరాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన రవాణా శాఖ సిబ్బందిని కలెక్టర్ అభినందించారు. రోడ్డు ప్రమాదాల బారినపడి, ఇతర అనారోగ్య కారణాల వల్ల ఎంతోమంది సరైన సమయానికి రక్తం దొరకక మృత్యువాత పడుతున్నారని తెలిపారు. ప్రజలందరూ రోడ్డు భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించే విధంగా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి నిర్మల్ ను రోడ్డు ప్రమాదాల రహిత జిల్లాగా మార్చాలన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 26 ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి, తగిన చర్యలను చేపట్టడం ద్వారా 20 వరకు ప్రమాదకర ప్రాంతాలను ప్రమాద రహిత ప్రదేశాలుగామార్చినట్లుతెలిపారు. ప్రమాదకర డ్రైవింగ్, హెల్మెట్ లేని డ్రైవింగ్, మైనర్ డ్రైవింగ్ వంటి వాటిపై దృష్టి సారించాలన్నారు. పోలీసు శాఖ సహకారంతో ఎప్పటికప్పుడు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టాలన్నారు. రోడ్డు భద్రత నియమాలను పాటించని వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమానికి వచ్చిన పోశెట్టి అనే వృద్ధుని చేతిలో హెల్మెట్ ను గమనించిన కలెక్టర్ ఆయనను అభినందించారు. ప్రతి ఒక్కరు పోశెట్టిని ఆదర్శంగా తీసుకొని ద్విచక్ర వాహనాన్ని నడిపే సమయంలో ఎల్లప్పుడూ హెల్మెట్ ధరించాలని సూచించారు. అనంతరం కార్యాలయ ఆవరణలో అధికారులతో కలిసి కలెక్టర్ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ రవాణా అధికారి దుర్గాప్రసాద్, సహాయ మోటార్ వెహికల్ ఇన్స్ పెక్టర్లు ముర్తాజ అలీ, రానాశ్రీ, అక్షయ్, రజినీకాంత్ లు, డిఎంహెచ్ఓ రాజేందర్, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ కుమార్, నిర్మల్ పట్టణ తహసిల్దార్ రాజు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

---

### మండలంలో

# ముగిసిన గ్రామసభలు

## - సాకేర గ్రామంలో గ్రామ సభలో పాల్గొన్న జెడ్పి సీఈఓ గోవింద్

**సోన్, జనవరి 23 సూర్య మేజర్ న్యూస్:**

మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న గ్రామసభలు చెదురు మొదురు సంఘటనలు మినహా ప్రశాంతంగా ముగిసాయి.. గురువారం మండల కేంద్రంలోని సాకేర, గాంధీ నగర్, బొప్పారం, కూచన్ పల్లి, సంఘం పేట గ్రామాలలో అధికారులు గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పి సీఈవో గోవింద్ సాకేర గ్రామసభలో పాల్గొని మాట్లాడారు. అర్హు లందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని అన్నారు. అర్హులుగా ఉండి సంక్షేమ పథకాల జాబితాలో పేర్లు నమోదు కానట్లయితే, మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అ నార్హులకు జాబితాలో పేర్లు వచ్చినట్లయితే తక్షణమే గ్రామసభలోనే తొలగించాలని అధికారులకు సూచించారు.



సాకేర గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్ ను గ్రామస్తులు తమ పేర్లు రైతు ఆత్మీయ భరోసా లో రానందుకు ఆయనపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మల్లేష్ ఎంపీడీవో సురేష్, ఎంపీ ఓ ఖలీల్ హైమాద్, డిటి జ్యోతి, ఆర్ ఐ రఫీక్, వ్యవసాయ అధికారులు వినోద్ కుమార్, ఉమామహేశ్వరి, ప్రగతి, రాజమల్లు, పంచాయతీ కార్యదర్శులు వెంకటేష్, ప్రియాంక, అశోక్, సంగీత, ఖాజ మొహీనుద్దిన్ , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య



# అర్హులందరికీ లబ్ధి చేకూరాలనే ఉద్దేశ్యంతో ప్రజాపాలన గ్రామ సభలు

**- మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్లు**

**మందమర్రి, సూర్య మేజర్ న్యూస్.**



కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఈ నెల 26 న ప్రారంభించనున్న నేపథ్యంలో అర్హులైన నిరుపేదలకు లబ్ధి చేకూరాలనే ఉద్దేశ్యంతో ప్రజాపాలన గ్రామ సభలను నిర్వహించి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరిస్తోందని మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం పట్టణంలోని పలు వార్డులో నిర్వహించిన గ్రామ సభలను సందర్శించిన ఆయన కేకే 1 డిస్పెన్సరీ వెనకాల గల ప్రాంగణంలో రెండో రోజు కొనసాగుతున్న 14 వ వార్డులోని ప్రజాపాలన వార్డు సభ కార్యక్రమాన్ని సందర్శించి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల వంటి నాలుగు సంక్షేమ పథకాలను ప్రారంభించనున్న నేపథ్యంలో ప్రజా పాలన గ్రామ సభలను ఏర్పాటు చేయడం జరిగిందని, సంక్షేమ పథకాలను అర్హులకు సహాయం అందించాలనేది ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని అన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఏర్పాటుచేసిన హెల్ప్ డెస్క్ లలో కొత్త దరఖాస్తులు అలాగే సర్వేలో సేకరించిన వివరాల మేరకు రూపొందించిన జాబితాలో గల అభ్యంతరాల దరఖాస్తులను అందించవచ్చని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం అధిక ప్రాధాన్యతనిస్తూ ఇల్లు నిర్మించుకునేందుకుగాను స్థలం ఉన్న వారికి ఇది ఒక జాబితాగా, స్థలం లేనివారిది రెండవ జాబితాగా ఈ సభల్లో ప్రదర్శించడం జరిగిందని ఇందులోని వివరాలను సరి చేసుకోవాల్సిందిగా కమిషనర్ కోరారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయ సర్వేయర్ డి శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న సంక్షేమ పథకాల్లో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఒకటని, భూమిలేని నిరుపేదలకు యేట 12000 రూపాయల ఆర్థిక సహాయం అందించాలని ఉద్దేశంతో ఆత్మీయ భరోసా పథకం ప్రవేశపెట్టిందని అన్నారు. ఈ పథకం కేవలం వ్యవసాయానికి అనుబంధంగా పనిచేసే కూలీలకే అమలు అవుతుందని, ఇందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకంలో 20 రోజులు పని దినాలలో పని చేసి, జాబ్ కార్డు పొందిన వారికి మాత్రమే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వర్తిస్తుందని శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా సంక్షేమ పథకాలు మంజూరు చేయాలని కోరుతూ పలువురు దరఖాస్తులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్, నాయకులు మంద తిరుమల్ రెడ్డి, 14 వ వార్డు ఇన్చార్జ్ నెరువట్ల శ్రీనివాస్, ఎండి ఇషాక్, యువ నాయకులు రాయబారపు కిరణ్, రవి కిరణ్, సతీష్, శివ రామకృష్ణ, చోటేమియ, గట్ల సారంగపాణి, అన్వేష్, ఆర్పిలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పై

# సిపిఎం పార్టీ సమరశీల పోరాటాలు

**- రాష్ట మహాసభల వాల్ పోస్టర్లు విడుదల**

**తిర్యానీ, జనవరి 23, సూర్య మేజర్ న్యూస్**




తిర్యాని ఈ నెల 25 తేదీ నుండి 28 తేదీ వరకు సీపీఎం పార్టీ రాష్ట 4వ సంగారెడ్డి లో జరుగుతున్నా మహాసభలను జయప్రదం చేయాలని మహాసభల కు సంబంధించిన వాల్ పోస్టర్లను మండల కేంద్రంలో కొమురం భీం చౌరస్తాలో సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు గేడం టికనంద్ సీపీఎం నాయకులతో కలిసి గోడ పోస్టర్లను విడుదల చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సిపిఎం పార్టీ అనేక ప్రజ సమస్యల పై సమరశీల పోరాటాలు నిర్వహిస్తుందని అదే సందర్భంలో జిల్లాలో కూడా అనేక ప్రజా సమస్యలను పరిష్కారానికి ప్రభుత్వంతో పోరాడుతుందని అన్నారు. జిల్లాలో పోడు రైతుల పక్షాన సీపీఎం పార్టీ పోరాడి పట్టలు ఇప్పించిందని, అంతే కాకుండా జిల్లాలో తూనికకు సేకరణ లో భాగంగా పులి పేరుతో తునికకు సేకరణ చేయకూడదు అని జిల్లా అటవీ శాఖ అధికారులు సంబంధిత రాష్ట అధికారులకు తెలియజేసిన వెంటనే సీపీఎం పార్టీ స్పందిస్తూ జిల్లాలో పులి పేరుతో తూనికకు సేకరణ ఆపకూడదు అని జిల్లా కలెక్టర్ ద్వారా రాష్ట అటవీ శాఖ అధికారులకు లేక రాయడం జరిగింది దాని వలన జిల్లాలో తూనికకు సేకరణ ప్రారంభమైంది అంతే కాకుండా కొమరం భీమ్ కాల్వలు పూర్తి చేసి రైతులకు నీరు అందించాలని, జిల్లా కేంద్రంలో మెడికల్ కళాశాలలో ప్రఫెసర్లు. డాక్టర్లు ఇతర సిబ్బంది నియమించాలని దానికి అనుసంధానంగా ఉన్నా జిల్లా కేంద్ర ఆసుపత్రిలో డాక్టర్లు సాంకేతిక సిబ్బంది అందుబాటులో ఉంచాలని పోరాటాలు చేయడం జరిగిందఇప్పుఆపకూడదని, జిల్లాలో ఉన్నటు వంటి ఆసుపత్రులలో ప్రజలకు అవసరమైన మందులు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లాలో పెండింగ్ లో ఉన్న తునికకు బొనస్ చెల్లించాలని కోరినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో నాయకులు సచిన్. భీమ్ రావ్. లెనిన్ కార్తీక్ రాజయ్య పాల్గొన్నారు.


## అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు జిల్లా అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి

**- తిర్యాని మండలంలో పర్యటన**

**తిర్యాని జనవరి 23 సూర్య మేజర్ న్యూస్**




అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయని ఆసిఫాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. గురువారం రోజున మండలంలోని సుంగపూర్ గ్రామపంచాయతీలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభకు అయిన ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామంలోని




పలు సమస్యలు గ్రామస్తుల ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. అక్కడి నుండి మండలంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలకు వచ్చిన ఆయన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. పదో తరగతి విద్యార్థులకు పాఠాలు బోధిస్తూ రానున్న పరీక్షలకు సిద్ధంగా ఉండాలని విద్యార్థులను సూచించారు. మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ నిర్వహించి అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న ప్రజాపాలనలో భాగంగా నిర్వహిస్తున్న నాలుగు ముఖ్యమైన పథకాలలో భాగంగా మండలంలోని అర్హులందరికీ పథకాలు వర్తిస్తాయని ఎవరు కూడా తొందరపడవద్దని సూచించారు. శత శాతం ఉత్తీర్ణత కార్యక్రమంలో భాగంగా పదో తరగతి విద్యార్థులకు ఉదయం ఒక గంట ముందు చదువుకునే అవకాశం ఒక గంట తర్వాత ఉదయం చదివిన దానికి ఉపాధ్యాయులు పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. రాష్ట్రంలోనే జిల్లా పై చేయి సాధించే విధంగా పదో తరగతిలో శత శాతం ఉత్తీర్ణత అని కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించడం జరిగిందని తెలిపారు. నీతి అయోగ్ కార్యక్రమంలో బాగంగా మండలానికి మూడు కోట్ల నిధులు మంజూరైనట్లు తెలిపారు. ఈ నిధులతో మండలంలోని అంగన్వాడి ఇతర మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు పేర్కొన్నారు. సంపూర్ణత అభ్యన్ కార్యక్రమంలో భాగంగా మండలంలో 30 సంవత్సరాల పైబడి వారందరికీ బీపీ మరియు షుగర్ పరీక్షలు చేయడం జరిగిందని తెలిపారు. నీతి అయోగ్ కార్యక్రమంలో భాగంగా 6 పారామీటర్లో అన్నిట్లో మండలం ముందున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సహకరించిన ప్రతి ఒక్క అధికారిని అభినందిస్తున్నట్లు ఆయన తెలిపారు. నీతి అయోగ్ కార్యక్రమంలో భాగంగా మండలంలో మరింత అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టే విధంగా చర్యలు చేపడతామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మల్లేష్, ఎంఈఓ అంజయ్య, డాక్టర్ పల్లవి వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థుల సంక్షేమంపై ప్రత్యేక చర్యలు

**- జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి పురుషోత్తంనాయక్**

**మంచిర్యాల,సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలోని విద్యార్థుల సంక్షేమంపై ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి పురుషోత్తంనాయక్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని వెనుకబడిన తరగతుల పోస్ట్మెట్రిక్ బాలికల వసతి గృహాలలో జిల్లా రవాణాశాఖ అధికారి సంతోష్కుమార్తో కలిసి విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేయడంతో పాటు రోడ్డు భద్రతా నిబంధనలపై అవగాహన కల్పించారు.




ఈ సందర్భంగా జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి మాట్లాడుతూ విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని, డైట్ చార్జీలు పెంచి నూతన మెను అమలు చేస్తూ పోషక విలువలు గల ఆహారాన్ని అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా రవాణా అధికారి విద్యార్థులకు వేడినీటి కొరకు 2 గీజర్లు ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వసతి




గృహ సంక్షేమాధికారి, ఎ.బి.సి.డబ్ల్యు.ఓ., విద్యార్థినులు పాల్గొన్నారు.

## గందరగోళంలో గ్రామసభ ప్రజాపాలన కార్యక్రమం

**చింతలమానేపల్లి, జనవరి 23, సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని కర్జవెల్లి, రుద్రపుర్, దిందా, గూడెం, రన్వెల్లి గ్రామాలలో గురువారం ప్రత్యేక అధికారి తహసిల్దార్ మునవర్ షరీఫ్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీలలో ప్రజా పాలన కార్యక్రమంలో గ్రామసభలు నిర్వహించారు. కర్జవెల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల కమిటీ జాబితాలో అర్హులకు చోటు కల్పించకుండా అనర్హులకు, కాంగ్రెస్ పార్టీ




వారికి చోటు కల్పించారని గ్రామస్తులు, గ్రామ పెద్దలు, ఇతర పార్టీల వారు వాగ్వాదానికి దిగారు. ఇందిరమ్మ ఇళ్ల కమిటీలో సభ్యులుగా ఇష్టం వచ్చిన వారిని నియమించారని వారి వల్ల దుర్వినియోగం జరుగుతుందని డబ్బులు తీసుకొని ఇష్టం వచ్చినవారికి ఇందిరమ్మ ఇళ్లలు మంజూరు చేస్తున్నారని గ్రామస్తులు ఆరోపించారు. కర్జవెళ్ళి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల కమిటీ జాబితాను రద్దు చేయాలని కోరుతూ తహసిల్దార్ కు వివిధ పార్టీల నాయకులు, గ్రామస్తులు దరఖాస్తు అందజేశారు. మొదటగా కొత్త రేషన్ కార్డులు 36 మంజూరు కాగా, మొత్తం ఇందిరమ్మ ఇల్లు 356 దరఖాస్తు కావడం జరిగింది. ఇరు పార్టీల నాయకులు మాట్లాడుతూరీ ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్పినవారికే మంజూరు చేస్తారని మిగతావారికి ఎప్పుడిస్తరాని తహసిల్దార్ ను ప్రశ్నించారు. మునవర్ షరీఫ్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల కొరకు దరఖాస్తు చేసిన వారికి ఎలాంటి అవకతవకలు జరగకుండా ఇల్లు మంజూరు అయ్యేలా చేస్తానని, ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు వచ్చేలా చొరవ తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజా పాలన సిబ్బంది, కార్యదర్శి ఇంగని ఇస్తారి, పిల్డ్ అసిస్టంట్, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు, దరఖాస్తుదారులు తదితరులు పాల్గొన్నారు.



# వసంత పంచమి వేడుకల ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష సమావేశం

**- వసంత పంచమి వేడుకలకు బాసర ఆలయంలో అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలి - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్(బాసర ), సూర్య మేజర్ న్యూస్**

వసంత పంచమి వేడుకలకు బాసర ఆలయంలో అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్లోని తన చాంబర్లో బాసర సరస్వతి ఆలయంలో వసంత పంచమి వేడుకల ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వసంత పంచమి పండుగను పురస్కరించుకొని ఫిబ్రవరి 2, 3 వ తేదీల్లో బాసరకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. భక్తుల రద్దీని అంచనా వేసి తగిన విధంగా క్యూలైన్లను, అదనపు అక్షరాభ్యాస మండపాలను ఏర్పాటు చేయాలన్నారు. క్యూలైన్లలో చిన్నపిల్లలు, వృద్ధులకు పాలు, పండ్లను అందించాలన్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఇబ్బంది కలగకుండా త్రాగునీరు, బయోటాయిలెట్ లను ఏర్పాటు చేయాలన్నారు. దూర ప్రాంతం నుంచి వచ్చే భక్తులకు వసతి సౌకర్యాన్ని కల్పించాలన్నారు. నిరంతరం పారిశుద్ధ్య కార్యక్రమాలను కొనసాగిస్తూ పరిశుభ్రతను పాటించాలన్నారు. ఎక్కువ సంఖ్యలు చెత్తబుట్టలను ఏర్పాటు చేయాలని తెలిపారు. రెండు రోజులపాటు భక్తులకు నిరంతరం అన్నదానం ఏర్పాటు చేయాలన్నారు. భక్తులకు





సరిపడినంత ప్రసాదాన్ని అందుబాటులో ఉంచాలని తెలిపారు. శిశువులకు పాలిచ్చేందుకు వీలుగా బేబీ ఫీడింగ్ గదులను ఏర్పాటు చేయాలన్నారు. ఆలయ పరిసరాలన్నీ సీసీ కెమెరాలు పర్యవేక్షణలో ఉంచాలన్నారు. ఆలయం సమీపంలో అంబులెన్స్, అగ్నిమాపక యంత్రాలని అందుబాటులో ఉంచి ఎటువంటి వాంఛనీయ ఘటనలు ఏర్పడకుండా జాగ్రత్త వహించాలన్నారు. వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి, వైద్యులను, అత్యవసర మందుల్ని అందుబాటులో ఉంచాలన్నారు. హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేయాలని తెలిపారు. రైల్వే స్టేషన్, బస్టాండ్ ల నుండి భక్తులు ఆలయానికి సులువుగా చేరుకునే విధంగా రోడ్డు మార్గాన్ని తెలిపే విధంగా బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. ఆలయంలో ప్రవేశం, నిష్క్రమణ, త్రాగునీరు, మరుగుదొడ్ల వివరాలు తెలిపే విధంగా సూచన బోర్డులను ఏర్పాటు చేయాలని తెలిపారు. పార్కింగ్ సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రైవేటు వాహనాల్లో పరిమితికి మించి భక్తులను రవాణా చేయనీయకుండా, అధిక చార్జీలు వసూలు చేయకుండా పోలీసు శాఖ సమన్వయంతో చర్యలు చేపట్టాలన్నారు. గోదావరి నది, సరస్వతి ఆలయం దగ్గర పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గోదావరి ఘాట్ ప్రాంత ప్రదేశంలో నిరంతర పారిశుద్ధ్యన్ని కొనసాగించాలన్నారు. ఎప్పటికప్పుడు బ్లీచింగ్ పౌడర్ ను చల్లాలని సూచించారు. గోదావరి నదిలో స్నానమాచరించి దుస్తులు మార్చుకునేందుకు వీలుగా గదులను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. గోదావరి నది వద్ద గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని తెలిపారు. ఈ సమావేశంలో బాసర దేవాలయ ఈవో నవీన్ కుమార్. అసిస్టెంట్ ఈవో సుదర్శన్, భైంసా ఆర్డీవో కోమల్ రెడ్డి, మత్స్యశాఖ ఏడి రాజ నరసయ్య, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సంస్కృతి సంప్రదాయాలతో
# ఆకట్టుకున్న బొమ్మల కొలువు

**మందమర్రి, సూర్య మేజర్ న్యూస్.**

ఏరియాలోని ఇల్లందు క్లబ్‌లో మందమర్రి ఏరియ లేడీస్ క్లబ్ అధ్యక్షురాలు జి స్వరూప రాణి-దేవేందర్ అధ్యక్షతన తెలుగు సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా పలు ఆకృతులతో కూడిన సెట్టింగు, బొమ్మలతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది బొమ్మల కొలువును







గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శారద బలరాం (సీ&ఎండీ), సునీత వెంకటేశ్వర్ రెడ్డి ( డైరెక్టర్ పిపి) పాల్గొన్నారు. పల్లెటూరి వాతావరణంతోపాటు సంస్కృతి ప్రతిబింబించేలా కుటీరం,మంచే పర్ణశాల, గోశాల, పురాతన పనిముట్లు వివిధ రకాల బొమ్మలు ఆకట్టుకున్నాయి. అనంతరం అధికారుల సతీమణుల నృత్యాలు, నాటికలు పలువురునిఅలరించాయి. అనంతరం లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించి నటువంటి ఆటలు ,ముగ్గుల పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ మణి, ట్రెజరర్ కవిత, జాయింట్ సెక్రెటరీ సుజాత, గేమ్స్ సెక్రటరీ ఊర్మిళ, సుప్రియ,సుల్తానా,కమిటీ మెంబర్స్,లేడీస్ క్లబ్ మెంబర్లు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థులకు
# కలిగ్రాఫీ పై శిక్షణ

**భైంసా టౌన్,జనవరి 23,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ సుభద్ర నిలయం పులే నగర్ పాఠశాల విద్యార్థులకు హైదరాబాద్ విద్యాపీఠం నుండి వచ్చినటువంటి భగవాన్ దాస్ కాలిగ్రఫీలో భాగంగా ఇటాలిక్ రైటింగ్ ను 6వ తరగతి నుండి 9వ తరగతి విద్యార్థులకు వివరించారు.



ఇందులో భాగంగా ఇంగ్లీషు అక్షరాలను ఏ విధంగా అందంగా రాయాలి అనే స్కిల్స్ ని పిల్లలకు రాసి చూపించడం,నేర్పించడం జరిగింది.పిల్లలు మంచి చేతిరాతను అభివృద్ధి చేసుకుంటే భవిష్యత్తులో పరీక్షలలో మంచి మార్కులు సాధించే అవకాశం ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానాచార్యులు దేవేందర్,పాఠశాల అకడమిక్ ఇంచార్జ్ ఎస్.పోతన్న,ఆచార్యులు, మాతాజీలు,విద్యార్థులు పాల్గొన్నారు.

## బేటి బచావో బేటి పడావో దశాబ్ది ఉత్సవాల పోస్టర్లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ జనవరి 23, సూర్య మేజర్ న్యూస్**







కలెక్టరేట్‌లోని తన చాంబర్లో అదనపు కలెక్టర్లు, సంక్షేమ శాఖల అధికారులతో కలిసి గురువారం సాయంత్రం కలెక్టర్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మహిళా శిశు వికలాంగుల వయోవృద్ధుల శాఖ, మహిళా సాధికారత కేంద్రం (మిషన్ శక్తి ) బేటి బచావో బేటి పడావో దశాబ్ది ఉత్సవాల వేడుకలను ఈనెల 22వ తేదీ నుంచి మార్చి 8వ తేదీ వరకు 45 రోజుల పాటు వివిధ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. భేటీ బచావో బేటి పడావో దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అవగాహన సదస్సులు నిర్వహించాలని తెలిపారు. ఆడపిల్లల ప్రాముఖ్యత తెలియజేస్తూ ఆడపిల్ల పేరు మీదుగా మొక్కలు నాటించాలన్నారు. గర్భస శిశు లింగ నిర్ధారణ చట్టం గురించి అవగాహన కల్పిస్తూ లింగ సమానత్వం, ఆడపిల్లల చదువు ను ప్రోత్సహించాలని తెలిపారు. పాఠశాలలు కళాశాలలు మహిళలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్ కిషోర్ కుమార్, డిఆర్డిఓ విజయలక్ష్మి, మహిళ సంక్షేమ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గంజాల్ టోల్ ప్లాజా కార్మికులకు
# కనీస వేతనాలు 26,000 ఇవ్వాలి

**సోన్, జనవరి 23 సూర్య మేజర్ న్యూస్:**

గంజాల్ టోల్ ప్లాజా లో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉమ్మెన సురేష్ అన్నారు. గంజాల్ టోల్ ప్లాజాలో ఫేర్వేస్ టోల్ అండ్ సెక్యూరిటీ సర్వీసెస్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్, మేనేజర్ కార్మికులతో సమావేశం నిర్వహించి, స్కిల్డ్ కార్మికులకు 19,214 రూపాయలు ఇస్తాము, సెమీ స్కిల్డ్ 15964 రూపాయలు ఆన్ స్కిల్డ్ వారికి 13676 రూపాయలు ఇస్తాము అని చెప్పారు, గత కంపెనీ వాళ్లు అత్యధిక జీతం 24 నుండి 29 వేల రూపాయలు ఇచ్చారు, నూతనంగా వచ్చిన కంపెనీ జీతాలు



తగ్గించుకోమని చెప్పడం చాలా బాధాకరంగా ఉందని, కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో నిర్వహించే టోల్ ప్లాజా కార్మికులకు కనీస వేతనం ఇవ్వాల్సిన అవసరం కూడా ఉందని, ఇప్పుడున్న జీతానికి 30/. పెంచి ఇవ్వాల్సిన అవసరం ఉందని అన్నారు. కార్మికుల జీతాల సమస్య పరిష్కరించకుంటే సమ్మెకు ఇంకా వెళ్లడానికి సిద్ధంగా ఉంటామని,నూతనంగా వచ్చిన కంపెనీ వాళ్ళను సిఐటియు హెచ్చరిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటి జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మన సురేష్, యూనియన్ అధ్యక్షులు రమేష్, నాయకులు నవీన్, గంగాధర్, రాజేశ్వర్, శ్రావణ్, రాజకుమార్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
శుక్రవారం 24 జనవరి 2025



# బాసర ఆర్జియూకెటి అధికారులతో సమీక్షా సమావేశం

**- బాసర ఆర్జియూకెటి లో మెరుగైన వసతులు కల్పించాలి - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**







**నిర్మల్ (బాసర ), సూర్య మేజర్ న్యూస్**

బాసర ఆర్జియూకెటిలో మెరుగైన వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.గురువారం సాయంత్రం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్ బాసర ఆర్జియూకెటి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, యూనివర్సిటీలో విద్యార్థులకు ఎటువంటి సమస్యలు కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆర్జియూకెటిలో జరుగుతున్న అన్ని అభివృద్ధి పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకుని, యూనివర్సిటీ అభివృద్ధి, మరమ్మత్తుల పనులన్నీ పూర్తి చేయాలని తెలిపారు. యూనివర్సిటీ ప్రాంగణంలో నిరంతరం పారిశుద్ధ్య కార్యక్రమాలను కొనసాగించాలి, పరిశుభ్రతను పాటించాలన్నారు. యూనివర్సిటీలో విద్యను అభ్యసించే విద్యార్థులందరికీ నాణ్యమైన రుచికరమైన, ఆహారాన్ని అందించాలన్నారు. విద్యార్థులతో కమిటీలు ఏర్పాటు చేసి భోజన మెనూలో వారి సూచనలు, సలహాలు పాటించాలన్నారు. ప్రస్తుతం విద్యార్థులకు అందిస్తున్న భోజన మెనూ వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. యూనివర్సిటీలో చేపట్టిన కార్యక్రమాల వివరాల నివేదికలను ఎప్పటికప్పుడు అందజేయాలన్నారు. ఇప్పుడు ఉన్న డిజిటల్ లైబ్రరీలకు అనుగుణంగా మరికొన్ని డిజిటల్ లైబ్రరీలు ఏర్పాటు చేస్తామన్నారు.

గ్రంథాలయంలో సీటింగ్ సామర్థ్యాన్ని పెంచి, పోటీ పరీక్షలకు సన్నద్ధం అయ్యేవారికి సౌకర్యంగా పోటీ పరీక్షల ప్రత్యేక పుస్తకాలు సరిపడినన్ని సమకూర్చుకోవాలన్నారు. యూనివర్సిటీ ప్రాంగణంలో మహిళా శక్తి క్యాంటీన్‌ల ఏర్పాటుకు అవకాశాలను పరిశీలించాలన్నారు. దశల వారీగా విద్యుత్ వినియోగాన్ని తగ్గిస్తూ, సోలార్ విద్యుత్ వైపుకు మర్లాలన్నారు. యూనివర్సిటీ విద్యార్థులచే ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులకు మోటివేషన్ తరగతులను నిర్వహించాలన్నారు.ఈ సమావేశంలో బాసర ఆర్జియూకెటి కార్యాలయ పర్యవేక్షకులు ప్రొఫెసర్ రణధీర్, బైంసా ఆర్డిఓ కోమల్ రెడ్డి, డిఆర్డిఓ విజయలక్ష్మి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## యువతరానికి స్ఫూర్తి నేతాజీ సుభాష్ చంద్రబోస్

**భైంసా రూరల్,జనవరి 23,సూర్య మేజర్ న్యూస్**

భైంసా మండలంలోని చుచుంద్ ప్రాథమిక పాఠశాలలో స్వాతంత్ర సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128 జయంతిని



పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.సురేష్ మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన యోధుడు, ఆజాద్ హింద్ ఫౌజ్ స్థాపకుడు, స్వాతంత్ర్య పోరాటంలో నేతాజీ కృషి మరువలేనిదని అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గణపతి,పండరి,జి.రాజేశ్వర్,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వ్యాస రచన పోటీలు

**నిర్మల్, జనవరి 23, సూర్య మేజర్ న్యూస్**



జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా ఆర్టీసీ నిర్మల్ డిపో ఆధ్వర్యంలో డిగ్రీ విద్యార్థులకు ఆర్టీసీ డిపోమేనేజర్ ప్రతిమారెడ్డి వ్యాస రచన పోటీలు నిర్వహించారు. విద్యార్థులు బైక్‌ల పై వెళ్ళేటప్పుడు ట్రిబిల్ రైడింగ్ చెయ్యొద్దని లైసెన్స్ లేకుండా వాహనాలు నడపొద్దని ర్యాష్ డ్రైవింగ్ చేయెుద్దని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.కార్యక్రమములో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్ అధ్యాపకులు ఆర్టీసీ కంట్రోలర్లు రాజేందర్,రాజన్న పాల్గొన్నారు.

# జిల్లా పద్యకవులకు గిడుగు జాతీయ సాహిత్య సేవా పురస్కారాలు

**నిర్మల్ జనవరి 23, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ ప్రధాననగరానికి చెందిన ,నిర్మలభారతి వ్యవస్థాపకులు,ప్రముఖ




పద్యకవులు, వచనరచయితలు- బొందిడి పురుషోత్తమరావు, తెలంగాణ రచయితల వేదిక నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం,దొడ్డి కొమురయ్య సాహితీహాల్లో గిడుగు రామమూర్తి పంతులు ఫౌండేషన్ మరియు శంకరం వేదిక సంయుక్త ఆధ్వర్యంలో గిడుగు వర్ధంతి వేడుకలు, గిడుగు జాతీయ పురస్కారాల ప్రదానోత్సవం, తెలుగుభాషా పరిరక్షణపై కవిసమ్మేళనం సభా కార్యక్రమాల్లో హైకోర్టు న్యాయమూర్తి డా జస్టిస్ రాధారాణి, భారతీయ సాహిత్య అనువాద ఫౌండేషన్ అధ్యక్షులు కళారత్న డా బిక్కికృష్ణ, గిడుగు రామమూర్తి పంతులు ఫౌండేషన్ అధ్యక్షులు గిడుగు కాంతికృష్ణ, శంకరం వేదిక అధ్యక్షులు యలవర్తి ధనలక్ష్మి గిడుగు వారసురాలు ,మనువరాలు సీతామహాలక్ష్మీ చేతులమీదుగా గిడుగు జాతీయ సాహిత్య సేవా పురస్కారములను అందుకున్నారు.గత 40 సంవత్సరాలుగా బొందిడి పురుషోత్తమరావు ప్రత్యూష,తెలుగు సంరక్షణ సమితి ,తదితర సాహితీ సంస్థలు ద్వారా సేవలను అందించారు .వచనకవిత్వమును అందించారు. బి. వెంకట్ నిర్మలభారతి, కవియాత్ర, తెలంగాణ రచయితల వేదిక లతో పాటు వివిధ తెలుగు సాహిత్య సంస్థలద్వారా విశేషమైన తెలుగు సాహితీ సేవలను అందించారు.గేయం,కథా,వ్యాసములు, వచనకవిత్వమును సమాజానికి అందించారు ఇందుకు గుర్తింపు గా ఈ పురస్కారములను అందించినట్లు ఈ కవులు చెప్పారు. ప్రముఖ నిర్మల్ జిల్లా కవులు- తోడి శెట్టి పరమేశ్వర్, నేరెళ్ళ హన్మంతు, కారం శంకర్, డా అప్పాల చక్రధారి, డా దామెర రాములు, డా ఉప్పు కృష్ణంరాజు, డా మురళీధర్ ,కామారపు జగదీశ్వర్, పోలీస్ భీమేశ్ లు శుభాకాంక్షలు తెలిపి, అభినందించారు.

## మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలని వినతుల పర్వం

**- ఎన్నికల సాధన కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర సహాయ మంత్రి, కలెక్టర్ లకు వినతి**

**మందమర్రి, జనవరి 23, సూర్య మేజర్ న్యూస్.**

మందమర్రి పట్టణంలో మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలని మున్సిపల్ ఎన్నికల సాధన కమిటీ ఆధ్వర్యంలో వినతుల పర్వం



కొనసాగుతోంది. ఈ మేరకు మందమర్రిలో మున్సిపల్ ఎన్నికలు నిర్వహించే విధంగా చర్యలు చేపట్టాలని కోరుతూ మందమర్రి మున్సిపల్ ఎన్నికల సాధన కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర హోమ్ సహాయ మంత్రి



బండి సంజయ్, మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్‌లకు గురువారం వినతి పత్రం అందించారు. దీనికి సంజయ్ సానుకూలంగా స్పందించి రాష్ట్రపతి తో మాట్లాడతానని, ఎన్నికలు జరిగే విధంగా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారని మున్సిపల్ ఎన్నికల సాధన కమిటీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ కన్వీనర్ అందుగుల శ్రీనివాస్, కో కన్వీనర్స్ మేడిపల్లి సంపత్, డివి దీక్షితులు, బండారి సూరిబాబు, కొంగల తిరుపతిరెడ్డి, సప్పిడి నరేష్, మిట్ట లక్ష్మణ్, మాయ రమేష్, ఆర్ వెంకన్న, ఆర్ శేఖర్, దాసరి రాజనర్సు, వి వెంకన్న, డి రవిసాగర్, సిపెల్లి సాగర్, సైదుల శ్రీనివాస్, శివ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## తక్షణమే పంచాయతీ కార్యదర్శిని నియమించాలి

**-వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఉత్తర తెలంగాణ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ సాప పండరి**

**కుబీర్,జనవరి 23,సూర్య మేజర్ న్యూస్**

కుబీర్ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో జరిగిన గ్రామసభలో కొత్త రేషన్ కార్డు లిస్టులో అర్హులైన వారి పేర్లు లేవని, అనర్హుల పేర్లు మాత్రమే ఉన్నాయని పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు ఆందోళన చేశారు.ఈ విషయంపై స్పందించిన సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఉత్తర తెలంగాణ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ సాప పండరి గ్రామపంచాయతీ కార్యాలయానికి చేరుకొని వెంటనే గ్రామపంచాయతీ కార్యదర్శి నియమించాలని మండల తహసిల్దార్ అశోక్,ఎంపీడీవో నవనీత్ కుమార్‌కు వినతి పత్రం అందించారు.అంతేగాకుండా




గ్రామపంచాయతీ కార్యదర్శిని నియమించిన తర్వాతనే గ్రామసభ జరపి ఇందిరమ్మ ఇల్లు, కొత్త రేషన్ కార్డులు,ఆత్మీయ రైతు భరోసా,రైతు భరోసా ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులకు మాత్రమే కేటాయించాలని,ఇందులో ఎటువంటి అవకతవకలు లేకుండా,పారదర్శకంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు.సానుకూలంగా స్పందించిన అధికారులు రేపటి వరకు పంచాయతీ సెక్రెటరీనీ నియమించి,గ్రామసభ జరుపుతామని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు శేఖర్ మహారాజ్,వీరలింగం,అలికే పోతన్న,సుభాష్,తోకల రాజు,బోయిడి అభిషేక్,కత్తూరు పోతన్న స్వచ్ఛంద్,వడ్నం సాయినాథ్,పరశు రాం,పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## స్వయం సహాయక సంఘాలు ప్రభుత్వం అందిస్తున్న
# రుణ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



**ఆసిఫాబాద్ ప్రతినిధి , సూర్య మేజర్ న్యూస్**

ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు స్వయం సహాయక మహిళా సంఘాలకు ప్రభుత్వం అందిస్తున్న రుణ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశం మందిరంలో స్వయం సహాయక సంఘాలకు మంజూరైన 25 కోట్ల 4 లక్షల రూపాయల రుణ వితరణ చెక్కును మంచిర్యాల,





ఆదిలాబాద్ తెలంగాణ గ్రామీణ బ్యాంకు రీజనల్ మేనేజర్లు మురళీ మనోహర్ రావు, ప్రభుదాస్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారాం లతో కలిసి జిల్లా మహిళా సమాఖ్యకు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు అనేక కార్యక్రమాల ద్వారా ప్రోత్సహిస్తూ రుణ సౌకర్యాన్ని కల్పిస్తుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థిక స్వావలంబన పొందాలని తెలిపారు. గత 7 రోజులుగా సెర్ప్ సిబ్బంది, వి. ఎ. ఓ.లు, సి. సి.లు, ఎ. పి. ఎం.లు అహర్నిశలు కృషిచేసి బ్యాంకు లింకేజీ ప్రక్రియను పూర్తి చేయడం అభినందనీయమని అన్నారు. మహిళా సంఘాలు బ్యాంకులు అందించిన రుణాలను తీసుకొని సద్వినియోగం చేసుకోవాలని, ఆర్థికంగా బలోపేతం కావాలని ఆకాంక్షించారు. పిల్లలను చదివించి వారి ఉజ్వల భవిష్యత్తును మెరుగుపరచాలని తెలిపారు. తీసుకున్న రుణాలను తిరిగి క్రమం తప్పకుండా చెల్లించాలని, బ్యాంకులకు ఎలాంటి బాకీ లేకుండా చెల్లింపులు జరపాలని తెలిపారు. సుమారుగా 22 కోట్ల రూపాయలు తెలంగాణ గ్రామీణ బ్యాంకు వారు రుణాలు అందించడం సంతోషంగా ఉందని తెలిపారు, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు పోర్తేటి శ్రీదేవి ఈ నెల 26వ తేదీన ఢిల్లీలో జరగనున్న గణతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొనడం మహిళా సంఘాలకే కాకుండా జిల్లాకు గర్వకారణమని తెలిపారు. స్వయం సహాయక సంఘాల సభ్యులు క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహించాలని, ప్రతి గ్రూపు 20 లక్షల రుణాన్ని తీసుకునే స్థాయికి ఎదగాలని అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న రుణ సదుపాయాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెంది మరింత మందికి ఆదర్శంగా నిలువాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు డి. పి. ఎం. రామకృష్ణ, డి. ఆర్. పి.లు, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు శ్రీదేవి, సంబంధిత అధికారులు, మహిళా సమాఖ్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు



## గ్రామసభలు
# సమర్ధవంతంగా నిర్వహించాలి

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**బెల్లంపల్లి, జనవరి 23, సూర్య మేజర్ న్యూస్:**





ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో భాగంగా చేపడుతున్న గ్రామ సభలను సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార దీపక్ అన్నారు. గురువారం రోజున జిల్లాలోని బెల్లంపల్లి మండల ఆకెనపల్లి గ్రామంలో కొనసాగుతున్న గ్రామ సభలో బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి, ఆర్డిఓ హరికృష్ణ, ఏసిపి రవికుమార్, ప్రత్యేక అధికారి ఎస్సీ కార్పొరేషన్ ఈడీ దుర్గాప్రసాద్, తాసిల్దార్ జ్యోత్స్న లతో కలసి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు సంబంధించి జిల్లాలో కొనసాగుతున్న గ్రామసభలు, వార్డు సభలను సమర్ధవంతంగా నిర్వహించాలని తెలిపారు. సభలో చదివిన అర్హుల జాబితాలో పేర్లు రానివారు చేసుకునే దరఖాస్తులను స్వీకరించి రిజిస్టర్లో, ఆన్లైన్లో నమోదు చేయాలని తెలిపారు. ఇల్లు లేని నిరుపేద లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని, ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇండ్ల కొరకు దరఖాస్తు చేసుకున్న వారి వివరాల పరిశీలన అనంతరం అర్హుల జాబితాలో ప్రభుత్వ నిబంధనల మేరకు ప్రాధాన్యత క్రమంలో అత్యంత నిరుపేద అర్హులకు పథకం ఫలాలు అందించడం జరుగుతుందని, జాబితాలో వివరాలు రానివారు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. రేషన్ కార్డుల జారీలో నిబంధనలు పాటిస్తూ అర్హులైన అభ్యర్థుల వివరాలు క్షేత్రస్థాయిలో పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. గతంలో మీ-సేవ ద్వారా చేసుకున్న దరఖాస్తులు, కుల గణన, ప్రజాపాలన కేంద్రాలలో, వార్డు సభలలో దరఖాస్తు చేసుకోవచ్చని, అర్హులైన ప్రతి ఒక్క కుటుంబానికి ఆహార భద్రత రేషన్ కార్డు అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, రేషన్ కార్డు దరఖాస్తు ప్రక్రియ



నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. రైతు భరోసా పథకంలో వ్యవసాయ యోగ్యం కానీ గుట్టలు, రాళ్లు, కాలనీలు, ఇండ్ల వెంచర్లు, లే అవుట్లు, రైల్వే, నాలా భూములు, వివిధ అభివృద్ధి పథకాల కొరకు ప్రభుత్వం సేకరించిన భూములు జాబితా నుండి తొలగించాలని తెలిపారు. వ్యవసాయ యోగ్యం గల భూమికి రైతు భరోసా కచ్చితంగా అమలు చేయడం జరుగుతుందని, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం క్రింద నిరుపేద కూలీలు, వ్యవసాయ కూలీలు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కనీసం 20 రోజులు పని చేసిన కుటుంబాలను గుర్తించి, అర్హత మేరకు అర్హులైన లబ్ధిదారులకు పథకం వర్తింపజేయడం జరుగుతుందని తెలిపారు. ఈనెల 24వ తేదీ వరకు గ్రామ పంచాయతీలలో గ్రామసభలు, మున్సిపాలిటీలలో వార్డు సభలు నిర్వహించి అర్హులైన వారి జాబితాను చదివి వినిపించిన అనంతరం జాబితాలో లేని వారి నుండి దరఖాస్తు స్వీకరించడం జరుగుతుందని, గ్రామసభ నిర్వహించే ముందు ఆయా ప్రాంతాల ప్రజలకు సమాచారం అందించడం జరుగుతుందని అన్నారు.

## ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో
# నూతన ఎస్సై కి సన్మానం

**తిర్యాని జనవరి 23 సూర్య మేజర్ న్యూస్**

తిర్యాణి మండల నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన ఎంబడి శ్రీకాంత్ ను గురువారం రోజున తిర్యాని మండల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతన బాధ్యతలు స్వీకరించిన ఎస్సై శ్రీకాంత్ మాట్లాడుతూ ఇటు ప్రజలతో అటు ప్రభుత్వంతో మమేకమై ప్రజల సమస్యలను పరిష్కరించుల్లో పాత్రికేయులదే ముఖ్య పాత్రని పేర్కొన్నారు. ప్రజలకే సమస్య వచ్చిన తమకు దృష్టికి తీసుకు రాగలరని పాత్రికేయులను కోరారు.



ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు తాళ్ల వెంకటేశం గౌడ్, ఉపాధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్, గాజుల లక్ష్మణ్ గౌడ్, సీనియర్ పాత్రికేయులు మడవి నాగేశ్వర్, కడతల సాయి యంసాని భాస్కర్, కొమరం రాజు, నాగపూర్ మహేంద్ర గౌడ్, మూలమట్టం శివప్రసాద్, దుర్గం పవన్, కొత్తపల్లి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల సముదాయ సమావేశం

**కాసిపేట,జనవరి 23, సూర్య మేజర్ న్యూస్**

కాసిపేట మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు పాఠశాల సముదాయ సమావేశమును గురువారం నిర్వహించారు. సమావేశంలో కాసిపేట ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మామిడిపల్లి సాంబమూర్తి మాట్లాడుతూ విద్యార్థులకు సంబంధించిన అపార్ ఐడీలు జనరేట్ చేయాలని, విద్యార్థులకు సంబంధించిన అన్ని పరీక్షల మార్కులను ఎప్పటికప్పుడు అంతర్జాలంలో నమోదు చేయాలని, మధ్యాహ్న భోజనం సంఖ్యను ఆయా యాప్ లలో నమోదు చేయాలని సూచించారు.
కాసిపేట మండల విద్యాధికారి ముక్తవరం వెంకటేశ్వర స్వామి మాట్లాడుతూ విషయానుగుణంగా బోధనోపకరణాలు ఉపయోగించి విద్యార్థులకు సులభతరంగా అర్ధమయ్యే విధంగా విద్యా బోధన చేయాలని , బడి బయట పిల్లలను గుర్తించి వారిని ఆయా తరగతులలో చేర్చుకొని విలేజ్ ఎడ్యుకేషన్ రిజిస్టర్ నీ ఎప్పటికప్పుడు సవరించాలని సూచించారు. ప్రతినెల నిర్వహించే తల్లిదండ్రుల సమావేశంలో విద్యార్థుల ప్రగతిని, విద్యార్థుల హాజరు గురించి చర్చించాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల సముదాయ కార్యదర్శి బి.లస్మయ్య, రిసోర్స్ పర్సన్లు కిరణ్ కుమార్, శారదా, సముదాయ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిబపూలే గురుకులాలలో
# సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**బెల్లంపల్లి, జనవరి 23, సూర్య మేజర్ న్యూస్:**

మహాత్మ జ్యోతిబాపూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ సొసైటీ లోని సమస్యలను వెంటనే పరిష్కరించాలి ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. బెల్లంపల్లి పట్టణంలోని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలకు విచ్చేసిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఆర్ సి ఓ గోపీచంద్ కు ఆల్ ఇండియా స్టూడెంట్ అసోసియేషన్ (ఏఐఎస్ఎ) రాష్ట్ర అధ్యక్షులు అల్లి సాగర్, ఆల్ ఇండియా ఫెడరేషన్ ఆఫ్ డెమొక్రటిక్ స్టూడెంట్స్ రాష్ట్ర సహాయ కార్యదర్శి(ఎఐఎఫ్డిఎస్)సబ్బని రాజేంద్రప్రసాద్, తెలంగాణ విద్యార్థి సంఘం (టీవీఎస్) జిల్లా అధ్యక్షులు రేగుంట కాంతి కుమార్, తెలంగాణ విద్యార్థి పరిషత్ (టీజీవిపి) జిల్లా అధ్యక్షులు నాయిని మురళి శ్రావణ్ ఆధ్వర్యంలో ఉమ్మడి అదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి మహాత్మ జ్యోతిబాపూలే గురుకులాలలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా గురుకులాల్లో అనేక సమస్యలు నెలకొన్నాయని,ఫ్యాకల్టీ లేక విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారని, ప్రైవేట్ భవనాలలో గురుకులాలను కొనసాగించడం వల్ల సరైన సమయంలో అద్దె చెల్లించకపోవడం వల్ల భవన యాజమాన్యాలు ఇబ్బందులకు గురి చేస్తున్నారని,సరైన సదుపాయాలు కల్పించడం లేదని



కామన్ మెనూ అమలుపరచడంలో ప్రభుత్వం విఫలమైందని, విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు ఆహారాన్ని అందించాలని, పక్క భవనాలు నిర్మించే దిశగా పూనుకోవాలని, గురుకులాలను దేశానికి మార్గదర్శకంగా తీర్చిదిద్దేలా చర్యలు తీసుకోవాలని, అధికారులు అన్ని వేళల పర్యవేక్షిస్తూ విద్యార్థుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వెంటనే పరిష్కరించాలని, విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న వారిని వెంటనే సస్పెండ్ చేయాలని, విద్యార్థిని విద్యార్థులను అన్ని రంగాల్లో ఎదిగేలా ప్రోత్సాహాన్ని అందించాలని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని, ప్రతి గురుకులాల్లో విద్యార్థుల తల్లిదండ్రుల కొరకు వెయిటింగ్ హాల్స్ ను ఏర్పాటు చేయాలని, విద్యార్థుల తల్లిదండ్రులను గౌరవించాలని, విద్యార్థుల బాగోగులు ఎప్పటికప్పుడు తల్లిదండ్రులకు చేర్చే విధంగా రెగ్యులర్ గా పేరెంట్స్ మీటింగ్ ఏర్పాటు చేయాలని, విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని,గురుకులాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.

### అర్హులైన ప్రతి ఒక్కరికి

# సంక్షేమ పథకాలు

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రె

**కెరిమెరి ,సూర్య మేజర్ న్యూస్**

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల జారీలో జిల్లాలో అర్హులైన ప్రతి లబ్ధిదారునికి సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రె పునరుద్ఘాటించారు. ప్రజల దగ్గర నుండి సంక్షేమ పథకాలపై అభిప్రాయ సేకరణ సర్వే కు సంబంధించి జిల్లాలోని కెరమెరి మండలం కొఠారి గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో డిపిఓ భిక్షపతితో కలిసి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ సభల్లో చదువుతున్న జాబితాలో పేర్లు లేని లబ్దిదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మరోసారి ప్రజా పాలన సేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. రైతు భరోసా కింద సాగు భూములకు మాత్రమే భరోసా మొత్తాన్ని అందజేయడం జరుగుతుందని తెలిపారు. రాళ్లగుట్టలు, వెంచర్లు, ప్లాట్లు లాంటి భూములను గుర్తించడం జరిగిందన్నారు. భూమిలేని నిరుపేదలు గ్రామీణ ఉపాధి హామీ పథకంలో 20 రోజుల పైగా పని చేసిన కుటుంబాలను గుర్తించడం జరిగిందని వీరికి సంవత్సరానికి 12,000 చెల్లించడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం ప్రతి ఇంటికి అధికారులు సర్వే చేయడం జరిగిందని వివరించారు. దీని ప్రకారం అర్హులైన వారిని కానీ వారిని గుర్తించడం జరిగిందన్నారు. అర్హులైన వారి జాబితాను గ్రామసభలో గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి చదివి వినిపించడం జరుగుతుందని ఏదైనా అభ్యంతరాలు ఉంటే ప్రజలు తెలియజేయాలన్నారు. వాటిని సభలో నమోదు చేసి క్షేత్రస్థాయిలో మరోసారి అటువంటి వాటిపై సర్వే నిర్వహించడం జరుగుతుందని వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అంజద్ పాషా, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రజలు పాల్గొన్నారు



## అర్హులైన అందరికి పథకాలు అమలు

### -పథకాలపై అపోహలు నమ్మవద్దు

### - పెంబి గ్రామ సభలో ఎంపీడీఓ రమాకాంత్



**పెంబి, జనవరి 23,సూర్య మేజర్ న్యూస్:**

అర్హులైన వారందరికి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలు అమలు జరుగుతాయని పెంబి ఎంపీడీఓ రమాకాంత్ అన్నారు. గురువారం పెంబి మండల కేంద్రంలో గ్రామ సభ నిర్వహించి ప్రజలకు అవగాహన కలిల్పించారు. ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల దరఖాస్తులపై అవగాహన కల్పించి అర్హులైన వారందరు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ దుర్వ లక్ష్మణ్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సల్ల స్వప్నిల్ రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు సల్ల నరేందర్ రెడ్డి, బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు బదు వెంకటేష్,ఏఎవో రాజ్ కుమార్,తులాల శంకర్, భూమేష్, కార్యదర్శులు,వివిధ శాఖల అధికారులు, భారీ సంఖ్యలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే డ్రైవర్లకు, గార్డులకు 25 శాతం రన్నింగ్ అలవెన్స్ ఇవ్వాలి

### - బెల్లంపల్లిలో డ్రైవర్లు గార్డులు నల్ల బ్యాడ్జీలతో నిరసన

**బెల్లంపల్లి, జనవరి 23, సూర్య మేజర్ న్యూస్:**

రైల్వేశాఖలో పనిచేస్తున్న లోకో పైలట్స్, అసిస్టెంట్ లోకో పైలట్స్,గార్డులకు 25 శాతం రన్నింగ్ అలవెన్స్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బుధవారం రైల్వే గార్డులు డ్రైవర్లు బ్లాక్ డే పాటించారు. రైల్వే ఆలిండియా లోకో పైలట్స్ అసోసియేషన్ ఇచ్చిన పిలుపుమేరకు దేశవ్యాప్తంగా చేపట్టిన బ్లాక్ డే లో భాగంగా బెల్లంపల్లి పట్టణంలోని రైల్వే స్టేషన్ లో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా లోకో పైలట్ అసోసియేషన్ బెల్లంపల్లి బ్రాంచి ప్రెసిడెంట్ ఏ కే పటేల్, సీనియర్ నాయకుడు రవీంద్ర లు మాట్లాడారు. దేశంలో17జోన్లలో పనిచేస్తున్న రైల్వే ఉద్యోగులకు ఇస్తున్న 25 శాతం టీ ఏ అలవెన్స్ ను రైల్వే రన్నింగ్ స్టాఫ్ కు కేంద్ర ప్రభుత్వం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తమ సమస్యను పరిష్కరించే వరకు సంఘం సెంట్రల్ కమిటీ ఇచ్చే ఆందోళన కార్యక్రమాలు బెల్లంపల్లిలో కొనసాగిస్తామని స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో రైల్వే డ్రైవర్లు,అసిస్టెంట్ డ్రైవర్లు గార్డులు పాల్గొన్నారు.




### కాంట్రాక్టు కార్మికుల డబ్బులతో కొంటే ఒక పద్ధతి..

# కాంట్రాక్టర్ ఇస్తే మరో పద్ధతా ?

### - ప్రైవేటు సెక్యూరిటీ గార్డుల ఫ్రీ డ్రెస్ కోడ్ విషయంలో కాంట్రాక్టర్లకు మద్దతుగా అధికారులు - యాజమాన్యం ఇచ్చిన సర్క్యులర్‌లను అమలు చేయడంలో అధికారుల నిర్లక్ష్యం - సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు దూలం శ్రీనివాస్



**మందమర్రి, జనవరి 23, సూర్య మేజర్ న్యూస్.**

ప్రైవేటు సెక్యూరిటీ గార్డుల డ్రెస్ కోడ్ విషయంలో కాంట్రాక్టు కార్మికులు డబ్బులు పెట్టి కొన్నప్పుడు ఒక పద్ధతిగా, యాజమాన్యం ఇచ్చిన సర్క్యులర్ ప్రకారం డ్రెస్ కోడ్ కాంట్రాక్టర్ ఇవ్వాల్సి వస్తే అధికారులు మరో పద్ధతిన వ్యవహరిస్తున్నారని ఎస్సి కేస్ సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు దూలం శ్రీనివాస్ ఆరోపించారు. గురువారం మందమర్రి డివిజన్ పరిధిలో సింగరేణి గ్రౌండ్ లో జరిగిన పరేడ్ అనంతరం జరిగిన సమావేశంలో కార్మికులను ఉద్దేశించి దూలం శ్రీనివాస్ మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం టెండర్లోనే ప్రైవేటు సెక్యూరిటీ గార్డులకు రెండు జతల యూనిఫాం, షూ, టార్చ్ లైట్, లాఠీ, విజిల్, ఇతర సెప్టీ పరికరాలు ఇవ్వాలని ఉన్న మందమర్రి డివిజన్ పరిధిలో పనిచేస్తున్న ప్రైవేటు సెక్యూరిటీ గార్డులకు మాత్రం టెండర్లు మారుతున్న అధికారులు మాత్రం కార్మికులకు అవి ఇప్పించడంలో విఫలమవుతున్నారని అన్నారు. మందమర్రి డివిజన్ పరిధిలో రెండు ప్రైవేటు సెక్యూరిటీ గార్డుల టెండర్లు నడుస్తున్నాయని, అందులో ఇటీవలి కాలంలో ఒక టెండర్ కాలపరిమితి ముగిసి కొత్త టెండర్ రావడం జరిగిందని, మరొక టెండర్ గడువు రెండు నెలల్లో ముగుస్తుందని, నేటి వరకు పూర్తి స్థాయిలో డ్రెస్ కోడ్, సెఫ్టీ పరికరాలు ఇప్పించడంలో అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని అన్నారు. అనేక సార్లు అధికారులకు సిఐటియుగా మెమోరాండాలు ఇచ్చిన పట్టించుకున్న పాపాన పోలేదని, జనవరి 26 సందర్భంగా పరేడే లు చేపిస్తున్న అధికారులు కార్మికులకు సరైన డ్రెస్ లేక, షూస్, టోపి లేకున్న అధికారులు స్పందించకపోవడం శోచనీయమని అన్నారు. కొత్తగా టెండర్ పొందిన కాంట్రాక్టర్ నాసిరకం షూలు ఇచ్చిన, ఒకే డ్రెస్ బట్ట ఇచ్చి కార్మికులనే కుట్టుగోలు డబ్బులు జేబు నుంచి పెట్టుకొమ్మన్న కనీసం అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. అధికారులు కార్మికులకు రావాల్సి ఉంటే ఒకలాగా, కాంట్రాక్టర్ ఇవ్వాల్సి వస్తే మరోలాగా వ్యవహరించడం సరైన పద్ధతి కాదని, వెంటనే అధికారులు స్పందించి టెండర్ ఆర్డర్ లో ఉన్న విధంగా కార్మికులకు రావలసిన వాటిని వెంటనే ఇప్పించాలని సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం సిఐటియుగా డిమాండ్ చేశారు.

## కవ్వాల్ అడవుల్లో హైదరాబాద్ కాలేజీ విద్యార్థుల పర్యటన

**జన్నారం,జనవరి 23,సూర్య మేజర్ న్యూస్ :**

కవ్వాల్ అభయారణ్యంలో హైదరాబాద్ కు చెందిన ఎఫ్ సి ఆర్ ఐ ఫారెస్ట్ కాలేజీ విద్యార్థులు గురువారం పర్యటించారు. గొండు గూడా, బైసన్ కుంట, జన్నారం మండల కేంద్రంలో గల టింబర్ డిపోలను సందర్శించారు. అడవి అందాలను తిలకించారు. అడవిలో ఉన్న పక్షులను చూసి సంతోషం వ్యక్తం చేశారు. బైసన్ కుంటలో వాలిన రకరకాల పక్షులను తమ కేమరాల్లో బంధించుకున్నారు. కవ్వాల్ అభయారణ్యంలో జరిగిన అభివృద్ధి పనుల వివరాలను స్థానిక అటవీ అధికారులను అడిగి తెలుసుకున్నారు. వారి వెంట స్థానిక ఇన్చార్జి రేంజ్ ఆఫీసర్ సుష్మారావు,డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ తిరుపతి, బీట్ ఆఫీసర్లు లాలుబాయి, శ్రీనివాస్ లు ఉన్నారు.



## విద్యా సంస్థల్లో భారత రాజ్యాంగ పీఠికను చదివించాలి

**గుడిహత్నూర్,జనవరి'23 మేజర్ సూర్య న్యూస్:**


విద్యా సంస్థలలో భారత రాజ్యాంగ పీఠికను ప్రతిరోజు ప్రార్థనలో భాగంగా చదివించాలని ధర్మసమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు బదుగు రాజేశ్వర్ అన్నారు.గురువారం మండల కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ కార్యాలంలోని పోస్ట్ బాక్స్లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లక్ష పోస్టుకార్డుల ఉద్యమంలో భాగంగా ఉత్తరాలను పంపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ అమలైన గణతంత్ర దినోత్సవం రోజున జాతీయ జెండా వద్ద భారత రాజ్యాంగ గ్రంథాన్ని డా.అంబేద్కర్ చిత్రపటాన్ని ఏర్పాటు చేయాలని ,ప్రతిరోజు విద్యా సంస్థలలో విద్యార్థులు చదివే ప్రార్థన సమయంలో భారత రాజ్యాంగ పీఠికను ప్రతిజ్ఞగా చదివించాలని తెలంగాణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు తార రమేష్, సభ్యులు జయశీల,రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని అంబులెన్సులో తరలించిన ఆడే గజేందర్

**నేరడిగొండ జనవరి 23. సూర్య మేజర్ న్యూస్ :**

మండలంలోని పోలీస్ స్టేషన్ సమీపంలో రోడ్డు ప్రమాదానికి గురైన వ్యక్తిని దగ్గరుండి ఆదుకొని అంబులెన్స్ లో నిర్మల్ ఆసుపత్రికి చికిత్సకు తరలించారు. గురువారం గ్రామసభల పర్యవేక్షకు వెళ్తుండగా ఎస్సార్ ఫ్రేమ్ ఉద్యోగిని గాయపడిన వ్యక్తిని చూసి ఆడే గజేందర్ చికిత్సకు నిర్మల్ ఏరియా హాస్పిటల్ కి తరలించి తన ఉదాహరణ చాటుకున్నారు.



## మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడిగా అట్టేపల్లి శ్రీనివాస్ పటేల్

**కాసిపేట, జనవరి 23, సూర్య మేజర్ న్యూస్**

మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడిగా అట్టేపల్లి శ్రీనివాస్ పటేల్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల కేంద్రంలో గురువారం సంఘం ఎన్నికలో భాగంగా కాసిపేట మండల మున్నూరు కాపు కులస్తులు సమావేశమయ్యారు. సంఘం మండల అధ్యక్షుడి ఎన్నికల్లో అట్టెపల్లి శ్రీనివాస్ పటేల్ ఒకరే నామినేషన్ వేయగా ఎన్నిక ఏకగ్రీవం అయ్యింది. కాసిపేట మండల నూతన అధ్యక్షుడి ప్రమాణ స్వీకారోత్సవాన్ని జనవరి 26న ఉదయం 11 గంటలకు దేవాపూర్ సల్పాలవాగు రామాలయం సమీపంలో తలపెట్టగా అట్టెపెల్లి శ్రీనివాస్ పటేల్ ప్రమాణ స్వీకారోత్సవం చేయనున్నట్లు ఎన్నికల నిర్వాహకులు తెలిపారు. ప్రమాణ స్వీకార మహోత్సవానికి జిల్లా, రాష్ట్ర నాయకులు హాజరు కానున్నారని, కాసిపేట మండలంలోని మున్నూరు కాపు సంఘం బాంధవులందరూ హాజరు కావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇంగు నారాయణ పటేల్, సిద్ధం తిరుపతి పటేల్, భారతాని సతీష్ పటేల్, చింతల భీమయ్య పటేల్, సూరం కిషన్ పటేల్, మున్నూరుకాపు సంఘం నాయకులు, కులస్తులు పాల్గొన్నారు.